quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక తెలంగాణ

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476

మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 336 | ఆదివారం 01 సెప్టెంబర్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## నితీశ్ అధ్యక్ష ఎన్నికపై సవాల్



పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు

7

# విస్తారంగా వర్షం

వర్షాల వల్ల ఎలాంటి ఆకస్మిక విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ, సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండురోజులు పాటు అంత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

## అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో దంచికొడుతున్న వానలు

### పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

### వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండండి

### జిల్లా కలెక్టర్లకు సీఎస్ సూచనలు



**హైదరాబాద్, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు

మిగతా 2లో..



## మహిళలపై నేరాల్లో సత్వర న్యాయం జరగాలి

### అదే వారి భద్రతకు భరోసా ఇస్తుంది

### ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్31:** మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం

మిగతా 2లో..

## విదేశాల్లో దోచిన సొమ్ము

### బీఆర్ఎస్ అవినీతితో ప్రజాధనం దుర్వినియోగం

### ఏమొహం పెట్టుకుని కేసీఆర్ మళ్లీ వస్తారు

### 2 లక్షల రుణమాఫీచేసి చూపించాం

### రామగుండం బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి

**పెద్దపల్లి, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** బీఆర్ఎస్ నేతలు దోచిన సొమ్మును విదేశాల్లో దాచిపెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రామగుండం బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. ఏ మొహం పెట్టుకుని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ కానీ రైతులెవరూ అధైర్య పడొద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలో ప్రజల మనసులు గెలుచుకుందన్నారు భట్టి.

మిగతా 2లో..



## టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్!

### మూడు రాష్ట్రాలకు కొత్తగా పీసీసీ అధ్యక్షుల ఎంపిక!

### బెంగాల్‌కు దీపాదాస్ మున్షీ

### కేరళకు కేసీ వేణుగోపాల్

### కాంగ్రెస్ వర్గాల సమాచారం?



**న్యూఢిల్లీ, ఆగస్ట్31:** కాంగ్రెస్ పార్టీ 3 రాష్ట్రాలకు పీసీసీ అధ్యక్షుల ఎంపికను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. సదరు జాబితా సిద్ధమైందనిఆదివారం ఉదయంలోపు పేర్లను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు రాష్ట్రాలకుగానూ కొత్త పీసీసీలను ఖరారు చేసినట్లు సమాచారం. పశ్చిమ బెంగాల్ పీసీసీ చీఫ్‌గా దీపాదాస్ మున్షీ, కేరళకు కేసీ వేణుగోపాల్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు తెలుస్తోంది. కేరళకు సంబంధించి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కేసీ వేణుగోపాల్ స్థానంలో రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్, తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంఛార్జిగా దీపాదాస్ మున్షీ స్థానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భఘేల్‌ని నియమించనున్నట్లు

మిగతా 2లో..

## హర్యానా ఎన్నికల తేదీల్లో మార్పు




అక్టోబర్ 1నుంచి 5కి మార్చిన ఈసీ

కౌంటింగ్ 4కు బదులు 8న చేపడతామని వెల్లడి

7

## రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సీఎం

### విద్యార్థులు రోడ్డెక్కినా చలనం లేదు

### పురుగుల అన్నంతో విద్యార్థులకు నరకం

### పాలమాకుల కస్తూర్బా విద్యాలయం సందర్శన

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు విమర్శలు

**రంగారెడ్డి, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** రేవంత్ రెడ్డి యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్.. నువ్వు పూర్తిగా విఫలం అయిపోయావు అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది, సోషల్ వెల్ఫేర్ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే నువ్వు ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ మాటలు కోటలు దాటుతాయి.. చేతల్లో మాత్రం శూన్యం. విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ సీఎం దగ్గరే



మిగతా 2లో..



## టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

### హుస్సేన్ సాగర్, నాగార్జున సాగర్‌లపై ఫోకస్

### సాగర్ వరకు ఫోర్‌లేన్ల రహదారి నిర్మాణం

### సాగర్‌లో బిద్దిజమ్ థీమ్ పార్క్ అభివృద్ధి

**హైదరాబాద్, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** టూరిజం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. హైదరాబాద్ సహా నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు

మిగతా 2లో..

## పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ పర్యటన



సాకి చెరువుల అక్రమ కట్టడాల పరిశీలన

చెరువుల 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు గుర్తింపు

పలుచోట్ల అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితా సిద్ధం

7

quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక ఆంధ్రప్రదేశ్

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476
అమరావతి సంపుటి : 1 సంచిక : 336 ఆదివారం 01 సెప్టెంబర్ 2024 వెల : 3 రూ/.. పేజీలు - 8

## నితీశ్ అధ్యక్ష ఎన్నికపై సవాల్

7
పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు

# ముంచెత్తిన వాన


భారీ వర్షాలతో విజయవాడ ఒక్కసారిగా వణికిపోయింది. కుంభవృష్టితో ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోయాయి. కొండచరియలు సమీపంలోని ఇళ్లపై విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో నలుగురు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొండచరియల ధాటికి ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఇంకా శిథిలాల కింద ఎవరైనా ఉన్నారేమో అన్న అనుమానంతో యుద్ధ ప్రాతిపదికన శిథిలాలను అధికారులు తొలగిస్తున్నారు. మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ వద్ద ఈ కొండ చరియలు విరిగిపడిన ఘటన జరిగింది. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు వచ్చి చేరుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

### విజయవాడలో కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి



**విజయవాడ, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు కుండపోతగా పడుతుండటంతో విజయవాడలోని మొగల్రాజపురంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతిచెందారు. ఈ ఘటనలో మేఘన, బోలెం లక్ష్మి, లాలు, అన్నపూర్ణ అనే నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాగా, జేసీబీలు, ప్రొక్లెనర్లతో సహాయక చర్యలు కొనసాగుతుండగానే మట్టి పెళ్లలు ఇంకాపడుతున్నాయి. మట్టిపెళ్లలు పడుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. దీంతో జేసీబీలు, ప్రొక్లెనర్లను మిగతా 2లో..





## వర్షాలు, వరదలతో అప్రమత్తం

**తక్షణ సాయం కోసం జిల్లాకు 3కోట్లు విడుదల**
**భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 8 మంది మృతి**
**అధికారులతో వరుస సమీక్షలు నిర్వహణ**
**అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** తీవ్ర వర్షాలు, తుఫాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లను మెచ్చరించారు. తక్షణ సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్ల చొప్పున విడుదల చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉదయం నుంచి నిరంతరం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని వర్షాల ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయక చర్యలపై సమీక్షించారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతో సాయంత్రం మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. ఆదివారం కూడా వర్షాలు ఉంటాయన్న మిగతా 2లో..



## పెదకాకాని మండలం ఉప్పలపాడులో తీవ్ర విషాదం

### వాగులో కారు కొట్టుకు పోయి ముగ్గురు మృతి

**గుంటూరు, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడులో తీవ్ర విషాదం నెలకొంది. గత రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద ఉధృతి కారణంగా మురుగు వాగులో ఓ కారు కొట్టుకుపోయింది. ఈ ఘటనలో టీచర్ సహా ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. మృతులను రాఘవేంద్ర, సాత్విక్, మాన్విక్‌గా గుర్తించారు. భారీ వర్షాల కారణంగా పాఠశాలకు సెలవు ఇవ్వడంతో ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఏపీలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలయమై చెరువులను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఏపీ సీఎం చంద్రబాబు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. సీఎం ఆదేశాల మేరకు విశాఖ, అనకాపల్లి, ఎన్టీఆర్, గుంటూరు, కోనసీమ, కృష్ణా, కాకినాడ, అల్లూరి మన్యం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఇక భారీ వర్షాల కారణంగా విజయవాడలోని మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మృతిచెందారు. మృతుల్లో ముగ్గురిని మేఘన (25), లక్ష్మి (49), అన్నపూర్ణ (55)గా గుర్తించారు. మరో మృతుడిని కోల్‌కతాకు చెందిన కార్మికుడిగా అనుమానిస్తున్నారు.

## కలుషిత ఆహారంతో పిల్లలకు అస్వస్థత

### రెండు నెలల్లో 10 ఘటనలు.. బొత్స విమర్శలు

**విశాఖపట్నం, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** కలుషిత ఆహారం తిని, పిల్లలు, అస్వస్థతకు గురవుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. రెండు నెలల్లో పది ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. సంబంధిత అధికారుల మీద చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పిల్లల విషయంలో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినులు సీసీ కెమెరాలు పెట్టారని, ఆరోపిస్తుంటే దీనిపైన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలి.. పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యం ఇచ్చామని.. తెలుగు మీడియం తీసివేయలేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అమ్మఒడి పైసలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో నాడు – నేడులో అనేక పనులు చేపట్టామని తెలిపారు. మిగిలిన పనులు కూడా ఈ ప్రభుత్వం చేయాలని కోరారు. ఽుద్య మీద ఖర్చుపెట్టి ప్రతి పైసా కూడా రేపు భవిష్యత్తు కోసమేనని చెప్పారు. ఫార్మా క్షతగాత్రులకు, పార్టీ తరపున, ప్రకటించిన పరిహారం రెండు రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల అస్వస్థతపై కఠినమైన చర్యలు తీసుకొని, ఒక ఎస్ఓపీని అమలు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాస్తామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



## హర్యానా ఎన్నికల తేదీల్లో మార్పు



7

అక్టోబర్ 1నుంచి 5కి మార్చిన ఈసీ
కౌంటింగ్ 4కు బదులు 8న చేపడతామని వెల్లడి



## మహిళలపై నేరాల్లో సత్వర న్యాయం జరగాలి

**అదే వారి భద్రతకు భరోసా ఇస్తుంది**
**ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సులో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఆగస్ట్31:** మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం మిగతా 2లో..

## జగన్ బాటలోనే చంద్రబాబు

ఆసుపత్రుల్లో వైఎస్ పేర్లు తొలగించడం సరికాదు
పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు

మొదటి పేజీ తరువాయి..

## మహిళలపై నేరాల్లో
# సత్వర న్యాయం జరగాలి

ఉందన్నారు. మహిళా అత్యాచార ఘటనల్లో వీలైనంత త్వరగా న్యాయం జరగాలన్నారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణంతో పాటు భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టుపై కానీ న్యాయవ్యవస్థపై కానీ ఎవరూ ఎప్పుడూ అవిశ్వాసంగా మాట్లాడ లేదన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించడాన్ని 'చీకటి' కాలంగా అభివర్ణించిన ప్రధాని, ప్రాథమిక హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలపై, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను కాపాడిందని కొనియాడారు. గత పదేళ్లలో కోర్టుల మోడరనైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ రెండు రోజుల న్యాయ సదస్సులో చాలా కీలకమైనటువంటి చర్చ జరగనుందని మోదీ అన్నారు. 140 కోట్ల దేశ ప్రజల సంకల్పం ఒకటేనని.. అదే వికసిత్ భారత్ అని అన్నారు. భారత న్యాయ వ్యవస్థకు జిల్లా కోర్టులు చాలా కీలకమని పేర్కొన్నారు. జిల్లా కోర్టుల్లో నాలుగున్నర కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మోదీ తెలిపారు.

# విస్తారంగా వర్షం

ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# విదేశాల్లో దోచిన సొమ్ము



ఉద్యోగులకు ప్రతి నెల ఫస్ట్ కే జీతాలిస్తున్నామని చెప్పారు. రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పాం చేసి చూపించామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రూ. కోటితో ఇన్సురెన్స్ చేశామన్నారు. విద్యుత్ కార్మికులు 24 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. థర్మల్ పవర్ ప్రాజెక్టు పెడ్తాం.. సోలార్ పవర్ ప్రాజెక్టు తెస్తామన్నారు భట్టి. పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ను అమ్ముతామన్నారు. సోలార్ పవర్ ఎ÷-లాంట్ లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏటా మహిళలకు 20 వేల వడ్డీలేని రుణాలిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు పెడతామన్నారు. గురుకులాల్లో చదివే బిడ్డలకు బెస్ట్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కట్టి తీరుతామన్నారు. సంపద మొత్తం ప్రజలకు పంచిపెడుతున్న ప్రభుత్వం తమదన్నారు. సింగరేణి ప్రజలు ఎంతో కష్టపడి పనిచేస్తేనే.. దేశం, రాష్ట్రంలో వెలుగులు ఉంటాయని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గోదావరిఖనిలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. రూ.8వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. 'ఈ ప్రాంత యువతకు ఉపయోగపడేలా నైపుణ్య శిక్షణ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం, దీనికి కోసం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఎంతో కృషి చేశారు. వచ్చే ఏడాది వెయ్యి మందికి శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్‌ను అభివృద్ధి చేస్తాం.గత తొమ్మిదేళ్లలో రైతులు, సింగరేణి కార్మికులకు దగా జరిగింది. చెప్పినమాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2లక్షలలోపు ఉన్న రుణాలు మాఫీ చేశాం.

సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా మాఫీ జరగకపోతే సరిచేసి పూర్తి చేస్తాం. రుణమాఫీ జరగలేదని భారాస నాయకులు రెచ్చగొడుతున్నారు. రుణమాఫీ పక్రియ ఇంకా కొనసాగుతోంది.. రైతులు ఆందోళన చెందవద్దు'అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు.

# టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ కుమార్ గౌడ్!

తెలుస్తోంది. బొమ్మ మహేష్ గౌడ్ 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం, రహత్‌నగర్‌లో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో క్రియాశీలంగా పని చేసేవారు. ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొన్నాళ్లు ఉన్నారు.1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. తొలిసారిగా 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి.. ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2013 నుంచి 2014 వరకు గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ అయ్యారు. ఆ తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహేష్ గౌడ్ పోటీ చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం పీసీసీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించారు కానీ ఆ స్థానాన్ని అధిష్ఠానం మైనార్టీలకు కేటాయించడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. 2021 జూన్- 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్- 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్- 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (÷ుఖఅఆ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.

## టూరిజం అభివృద్ధిపై
# సీఎం దృష్టి

చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ - నాగార్జునసాగర్ ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ స్థాయి బుద్ధ మ్యూజియంను ఏర్పాటు చేయను న్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ టూరిజంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు . ఇందులో భాగంగా హైదరాబాద్-నాగార్జున సాగర్ మధ్య ఫోర్ లేన్ రోడ్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే హుస్సేన్ సాగర్ చుట్టూ చుట్టూ స్కై వాక్ వే నిర్మించాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని అధికారులకు సీఎం సూచించారు. అనుభవమున్న కన్‌స్టలెన్సీలు,నిపుణులతో అంతర్జాతీయస్థాయి నమూన డిజైన్లు తయారు చేయించాలన్నారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్? కోర్టులు, వివిధ స్టాళ్ల ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీ లో సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధారామాలు, పర్యాటక స్థలాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దేశ విదేశాల్లోని టూరిస్టులను ఆకర్షించేందుకు ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్ ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. టితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ను ఈ ప్రణాళిక లో భాగం చేయనుంది. నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేస్తారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్ లో విహరించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందించనున్నారు. గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆక్రమణలుంటే తొలగించాలని, అక్కడున్న ఇండ్ల వాసులు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సీఎం

ఉన్నాయి. కానీ హాస్టల్ విద్యార్థులకు అందాల్సిన కాస్మోటిక్ ఛార్జిలు అందడం లేదు. మెస్ బిల్లులు విడుదల చేయడం లేదు. పిల్లలకు పురుగులతో కూడిన అన్నం పెడుతున్నారు. మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్. యూ ఆర్ ఫెయిల్ టేక్ కేర్ ఆఫ్ ద స్కూల్స్ అండ్ రెసిడెన్సియల్స్ స్కూల్స్.. నీవు పూర్తిగా విఫలం అయ్యావు. మాటలు కాదు.. యాక్షన్‌లో చేసి చూపించు. పిల్లల గురించి ఆలోచించు అని హరీశ్‌రావు సూచించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎలా గుంజుకుందాం.. ప్రతిపక్షాల గొంతు ఎలా నొక్కుదాం.. ఎలా ఇబ్బంది పెడుదామని ఆలోచిస్తున్నావు.. పాలన వదిలిపెట్టావు. నేల విడిచి సాము చేస్తున్నవ్. పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టు. చక్కగా చదువు చెప్పే పని చేయ్. ఆ పని చేత కాదు. మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పని చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ పిల్లలను చూసి సోయి తెచ్చుకుని గురుకులాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ఈ ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని నిలదీశారు. ఆడపిల్లలు రెండు కిలోమీటర్లు నడిచి జాతీయ రహదారి మీద ధర్నా చేస్తే ఈ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు స్పందన లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల బాధ తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాం. పిల్లల కళ్లలో నీళ్లు కారిపోతున్నాయి. దుఃఖాన్ని ఆపులేకపోతున్నారు. భయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే విపరీతంగా కర్రలు విరిగిపోయేలా కొడుతున్నారని ఏడుస్తున్నారు. పిల్లల పరిస్థితి చూస్తుంటే మా కళ్లల్లో కూడా నీళ్లు ఆగలేదు. అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే, వాటిని తీసేసి తినండిని టీచర్లు చెబుతున్నారని పిల్లలు చెప్పారు. పాఠాలు సరిగా చెప్పడం లేదు. మంచి భోజనం లేదు. కనీస సౌకర్యాలు కూడా లేవని పిల్లలు బాధపడుతున్నారు. ఒక జత బట్టలు మాత్రమే ఇచ్చారని ఆరో తరగతి పిల్లలు చెబుతున్నారు. బుక్స్ కూడా ఇవ్వలేదు. బట్టలు రావు.. పుస్తకాలు రావు.. కడుపు నిండా భోజనం పెట్టే పరిస్థితి లేదు. గతంలో కేసీఆర్ సన్నబియ్యంతో భోజనం పెడితే.. ఇవాళ గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. ప్రతి రోజు కోడిగడ్డు ఇవ్వాలని ఉంది. వారానికి రెండుసార్లు ఇస్తున్నారు. ఆ కోడిగుడ్లు వాసన వస్తున్నాయని, వాటిని తినకలేకపోతున్నామని పిల్లలు బాధపడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఈ ప్రభుత్వంలో కస్తూర్బా విద్యాలయాలతో పాటు ఇతర గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. విషాహారం తిని పిల్లలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటి వరకు 500 మంది దాకా ఆస్పత్రి పాలయ్యారు. 38 మంది చనిపోయారు. ఒక వైపు పాము కాట్లు, మరో వైపు ఎలుకలు కొరుకుతున్నాయి. అయినా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రామాయంపేట ఎస్సీ గురకులంలో 11 మంది, నల్లగొండ బీసీ గురుకులంలో 13 మంది విద్యార్థులను ఎలుకలు కొరకడంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. ఒకప్పుడు తెలంగాణ గురుకులాలు దేశానికి ఆదర్శంగా ఉండేవి. ఇవాళ తల్లిదండ్రులు కూడా కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కులం పేరుతో దూషిస్తున్నారని పిల్లలు చెబుతున్నారు. ఇప్పటికైనా రివ్యూ చేయండి.. టీచర్లందరిని మార్చండి. నాణ్యమైన భోజనం పెట్టండని రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

## వర్షాలు, వరదలతో
# అప్రమత్తం

సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం-విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గాలుల వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు..నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు.హుద్ హుద్ తుఫాను సమయంలో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేడు పాటించాలని అధికారులకు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని చోట్ల 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైందని, ఆదివారం కూడా వర్షాలు పడతాయని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీఎం ప్రజలకు సూచించారు. బుడమేరులో నీటి ఉధృతి అధికంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు సీఎంకు వివరించారు. విజయవాడ నగరంలో రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు తెలిపారు.

# ముంచెత్తిన వాన

సిబ్బంది వెనక్కు తీసుకెళ్లారు. సమీపంలోని ఇళ్లల్లో ఉన్న స్థానికులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. భారీగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో కొండ చరియలు మరింతగా పడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే క్రీస్తురాజపురంలో రెండు ఇళ్లపై కొండచరియలు పడ్డాయి. సున్నపుబట్టీల దగ్గర కొండచరియలు పడి రెండు ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ఇళ్లల్లో చిక్కుక్కున్న వారిని భయటకు తీయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటువైపు ఎవరు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా (మైలవరం): జల దిగ్బంధంలో మైలవరం పట్టణం ఉండిపోయింది. పలు కాలనీలు నీట మునిగాయి. మైలవరం ఎర్ర చెరువుకు గండి, తారక రామనగర్‌లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. మైలవరం ప్రధాన సెంటర్‌లో మోకాళ్ల లోతులో వర్షపు నీరు ప్రవహిస్తోంది. మైలవరంలో ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. చంద్రగూడెం శివారు జంగాలపల్లిలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. కొండవాగు ఉధృతికి మైలవరం - పొందుగల గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బుడమేరు వరద అంతకు అంత పెరుగుతోంది.



# జగన్ బాటలోనే చంద్రబాబు

### ఆసుపత్రుల్లో వైఎస్ పేర్లు తొలగించడం సరికాదు
### పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు

**విజయవాడ, ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే.. ఇప్పుడు అదే బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తున్నారని అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు, ఆసుపత్రులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు తొలగించడాన్ని.. కాంగ్రెస్ పార్టీ ప్రతీకార చర్యగా భావిస్తోందన్నారు. ఎన్టీఆర్ అయినా వైఎస్సార్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లే అని చెప్పుకొచ్చారు. పాలనలో తమదైన ముద్ర వేసిన వాళ్లే అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇద్దరిని చూడాలి తప్పితే.. నీచ రాజకీయాలు ఆపాదించడం సమంజసం కాదన్నారు. వైఎస్సార్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంట్,పెన్షన్లు ఇలా ప్రతి పథకం దేశానికే ఆదర్శమన్నారు. వైఎస్సార్ ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని.. తెలుగు వారి ఆస్తి... తెలుగు వారి గుండెల్లో ఆయన స్థానం ఈనాటికీ పదిలమన్నారు. వైసీపీ మీద ఉన్న కోపాన్ని వైఎస్సార్ మీద రుద్దడం సరికాదన్నారు. వైసీపీలో వైఎస్సార్ లేరని... అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయి రెడ్డి పార్టీనే అంటూ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## కాళేశ్వరం కమిషన్
# గడువు పొడిగింపు

**హైదరాబాద్,ఆగస్ట్31 (క్విక్ టుడే న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలు పొడిగించింది. అక్టోబర్ నెలాఖరు వరకు పొడిగిస్తూ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. జూన్‌లోనే కమిషన్ విచారణ గడువు ముగియగా.. రెండు నెలలు పొడిగించారు. ఆగస్టు 31తో ఆ గడువూ ముగిసింది. అయినా, విచారణ పూర్తి కాకపోవడంతో మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## సంక్షోభంలో
# ఎన్డీయే ప్రభుత్వం

### రోజురోజుకూ తగ్గుతున్న మోదీ గ్రాఫ్
### భారత్‌లో సైతం బంగ్లాదేశ్ పరిస్థితులు
### ఎపి హక్కుల కోసం చంద్రబాబు నిలదీయాలి
### లేదంటే మద్దతు ఉపసంహరించుకోవాలి
### సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ

తిరుపతి,ఆగస్ట్31(ఆర్ఎన్ఎ): కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో పడిందని.. మరో వైపు ప్రధాని నరేంద్ర మోదీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోందని.. మోదీని మార్చాలని బీజేపీ నేతలే అంటున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అన్నారు. మోదీ తీరుపై ఆర్ఎస్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, 2109లో బీజేపీకి 300కి పైగా సీట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్లు సాధిస్తామని మోదీ ఢంకా భజాయించినా చివరకు 240కే పరిమితం కావాల్సి వచ్చిందన్నారు. బంగ్లాదేశ్ పరిస్థితులు భారత్‌లో సైతం వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఈ మేరకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీతో పాటు దేశ రాజకీయ అంశాలపై ఆయన స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్‌డిఎకు చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలని అన్నారు. నియంతలా వ్యవవహరిస్తున్న నరేంద్రమోదీకి చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలని.. చంద్రబాబు భయంతో కాకుండా ఏపీ హక్కులను రాజ్యాంగం బద్ధంగా అడగాలన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో ఏపీలో జరిగిన భూ అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. యాప్ రుణాల పేరుతో వేధించే వారిని కట్టేయాలన్నారు. దేశంలో నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిలక్ ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్య్ర భారతంలో అతితక్కువ మెజార్టీతో గెలిచిన ప్రధానిగా మోదీ నిలిచారని.. ఏపీ నుంచి చంద్రబాబు, బీహార్ నుంచి నితీశ్ మద్దతు ఇవ్వకపోతే మోదీ ప్రధాని అయ్యేవారు కాదన్నారు. బంగ్లాదేశ్ లో హసీనా నాల్గోసారి ప్రధాని అయ్యారని, అయితే ఆమె నియంతృత్వ పోకడలతో ప్రజలు తిరుగుబాటు చేయడంతో దేశం విడిచి భారత్‌లో తలదాచుకుంటుందన్నారు. పశ్చిమబెంగాల్‌లో మమత బెనర్జీ ఎంతో బలంగా ఉన్నప్పటికీ.. ఇటీవల వైద్య విద్యార్థిని హత్యాచారంతో ఆమె ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇదే ప్రభావం నరేంద్రమోదీపై కూడా పడుతుందని ఆయన అన్నారు. మోదీని దింపాలని ఆయన సొంత పార్టీ నేతలే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో కూరుకుపోయిందని, మోదీ మెడపై అసంతృతప్తి కత్తి వేలాడుతోందన్నారు. దేశంలో ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి ఉందన్నారు. ఇక ఇటీవల కాలంలో మహిళలపై మానభంగాలు పెరిగి పోయాయని? ఇందుకు పాలకులే బాధ్యత వహించాలన్నారు. ముంబయి సినీ నటి కాదంబరి జెత్వానీని వేధించిన పోలీసు అధికారులను, నేతలను విజయవాడలో కట్ డ్రాయర్లతో ఊరిగిస్తే తప్ప వారికి బుద్ధి రాదన్నారు. అలా చేయకపోతే పోలీసు అధికారులు భయపడరన్నారు. ఇక గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్

## బార్లు పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో శుక్రవారం అర్ధరాత్రి పబ్బులు, బార్లలో దాడులు చేశారు. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా 25 పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 107 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయింది. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి ఒంటి గంట వరకు తనిఖీలు కొనసాగాయి. మరోచోట గంజాయి పరీక్షల్లో ఇద్దరికి పాజిటివ్‌గా నిర్ధరణ అయింది. రంగారెడ్డి జిల్లాలోని బార్లలో మరో ముగ్గురు వ్యక్తులకు పాజిటివ్‌గా తేలింది. ఈ దాడులకు సంబంధించి తెలంగాణ నార్కొటిక్ బ్యూరో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

## సెప్టెంబర్‌లో రాహుల్ యూఎస్ పర్యటన

### ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్ట్31 :** లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకూ అమెరికాలో పర్యటించనున్నట్టు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా తెలిపారు. సెప్టెంబర్ 8న ఢల్లాస్, 9–10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో రాహుల్ పర్యటిస్తారని చెప్పారు. రాహుల్ గత ఏడాది మేలో అమెరికాలో మూడు రోజుల పర్యటనను శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ప్రారంభించారు. తన పర్యటనలో అక్కడి ప్రవాస భారతీయులను కలుసుకున్నారు. పలువురు యాక్టివిస్ట్‌లు, విద్యావేత్తలు, సివిల్ సొసైటీ సభ్యులతో కాలఫోర్నియా యూనివర్శిటీలో చర్చలు జరిపారు. రాహుల్ గాంధీ సెప్టెంబర్‌లో జరిపే అమెరికా పర్యటనపై శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీ విపక్ష నేత అయినప్పటి ఆయనతో ముఖాముఖీ కోరుతూ ఇండియన్ ఓవర్సీస్ చైర్మన్‌గా ఉన్న నాకు 32 దేశాలకు చెందిన భారతీయ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు, వ్యాపారులు, నేతలు, అంతర్జాతీయ మీడియా, ఇతరుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తుతు న్నాయి. స్వల్ప పర్యటన కోసం రాహుల్ ఆమెరికా వస్తున్నారు' అని తెలిపారు. 8న ఢల్లాస్, 9–10 తేదీల్లో వాస్టింగ్టన్ డీసీలు ఉంటారని, టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులు, విద్యావేత్తలు, కమ్యూనిటీ ప్రజలతో ఇంటరాక్షన్ ఉంటుందని, పలువురు టెక్రోక్రాట్లను కలుసుకునంటారని, డల్లాస్ ప్రాంత నేతలతో డిన్నర్‌లో పాల్గొంటారని తెలిపారు. ఆ మరుసటి రోజు వాషింగ్టన్ డీసీలో కూడా నేషనల్ ప్రస్ క్లబ్ సహా పలువురితో సమావేశమవుతారని, రాహుల్ అమెరికా పర్యటన విజయవంతం చేయడానికి తామంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చెప్పారు.

## నితీశ్ అధ్యక్ష ఎన్నికపై సవాల్

### పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్ట్31 :** బీహార్ సీఎం నితీశ్ కుమార్ ను జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడిగా ఎన్నుకోవడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పరిశీలించిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. జేడీయూ నుంచి బహిష్కరణకు గురైన గోవింద్ యాదవ్, పార్టీ చీఫ్‌గా నితీశ్ కుమార్ ఎన్నిక కావడాన్ని ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 29ఏ(9)కు అనుగుణంగా ఆయన ఎన్నిక జరుగలేదని ఆరోపించారు.కాగా, జస్టిస్ పుష్పేందర్ కుమార్ కౌరవ్‌తో కూడిన ధర్మాసనం ఆగస్ట్ 29న ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ పేర్కొన్న అంశాలు విచారణ పరిధికి పూర్తి దూరంగా ఉన్నాయని తెలిపింది. గతంలో కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఈ పిటిషన్‌కు వర్తించవని పేర్కొంది. ఎన్నికల ఫలితాల్లో కోర్టు జోక్యం చేసుకోదని స్పష్టం చేసింది. పిటిషన్ మెరిట్ లేనిదిగా పరిగణించిన ఢిల్లీ హైకోర్టు దానిని డిస్మిస్ చేసింది.

## హర్యానా ఎన్నికల తేదీల్లో మార్పు

### అక్టోబర్ 1నుంచి 5కి మార్చిన ఈసీ

### కౌంటింగ్ 4కు బదులు 8న చేపడతామని వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్ట్31:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని భారత ఎన్నికల కమిషన్ శనివారంనాడు సవరించింది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన పోలింగ్ తేదీని అక్టోబర్ 5వ తేదీకి మార్చింది. దీనితో పాటు జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లెక్కించే తేదీని కూడా అక్టోబర్ 4 నుంచి అక్టోబర్ 8వ తేదీకి మార్చింది.బిష్ణోయ్ కమ్యూనిటీ ఓటింగ్ హక్కులను, శతాబ్దాలుగా వారు అనుసరిస్తున్న అసోజ్ అమావాస్య ఫెస్టివల్ సెలబ్రేషన్లను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల తేదీని సవరించినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. అక్టోబర్ 1వ తేదీ పోలింగ్‌ను రీషెడ్యూల్ చేయాల్సిందిగా ఆల్ ఇండియా బిష్ణోయ్ మహాసభ, బికనీర్ (రాజస్థాన్) జాతీయ అధ్యక్షుడు తమకు లేఖ రాసినట్టు తెలిపింది. ఈ ఏడాది బిష్ణోయ్ కమ్యూనిటీ ఫెస్టివల్ అక్టోబర్ 2న జరుగనుందని, ఇందుకోసం సిర్సా, ఫతేబాద్, హిసార్‌లోని వేలాది కుటుంబాలు రాజస్థాన్ వెళ్తారని, అక్టోబర్ 1న ఎన్నికలైనందున వారు తమ ఓటింగ్ హక్కును వినియోగించుకోలేరని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసీ తాజా నిర్ణయం తీసుకున్నట్ట పేర్కొంది. గతంలో కూడా వివిధ కమ్యూనిటీల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ తేదీలను ఈసీ సవరించినట్టు వివరించింది.

## కాశ్మీర్ ఎన్నికలపై కాంగ్రెస్ నజర్

### 4న ఎన్నికల ర్యాలీకి రాహుల్ నిర్ణయం

**శ్రీనగర్, ఆగస్ట్31 :** కీలకమైన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ గాంధీ సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీన రెండు ఎన్నికల ర్యాలీల్లో రాహుల్ పాల్గొంటున్నారు. కాంగ్రెస్–నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుతో ఈ ఎన్నికలకు వెళ్తున్నాయి. రెండు పార్టీల అభ్యర్థుల తరఫున రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం సాగించనున్నట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్ తెలిపారు. జమ్మూ, కశ్మీర్‌లోని ఎన్నికల ప్రచార సభల్లో సెప్టెంబర్ 4న రాహుల్ పాల్గొని, ప్రసంగిస్తారని చెప్పారు. సౌత్ కశ్మీర్ జిల్లాలోని దూరు నియోజకవర్గం నుంచి మీర్ పోటీ చేస్తున్నారు.దూరు స్టేడియంలో జరిగే ఎన్నికల ర్యాలీతో పాటు జమ్ములోని సాంగల్దాన్‌లో జరిగే ర్యాలీలో రాహుల్ పాల్గొంటారని మీర్ చెప్పారు. రాహుల్ తమ ఆహ్వానాన్ని మన్నించి వస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మొదట విడత ఎన్నికల్లో ఎన్నికల్లో భాగంగా రాహుల్ పర్యటన ఉంటుందని, తక్కిన రెండు ఫేజ్‌లలోనూ రాహుల్ జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తారని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా సహా 40 మంది స్టార్ క్యాంపయినర్లు ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారని తెలిపారు.

## కేసీఆర్‌ను డెకాయిట్ అంటావా ?

### ఉత్తమ్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్‌ను డెకాయిట్ అని ఉత్తమ్ సంభోదించడం ఆయన దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని మాజీమంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన విమర్శలు గుప్పించారు. మంత్రి ఉత్తమ్‌కి హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు.శనివారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బూతులు మాట్లాడటంలో, అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌కు తానేమి వెనుకబడలేనని నిరూపించాలనుకున్నావా ఉత్తమ్.. అని ప్రశ్నించారు.పేరేమో ఉత్తమ్ కుమార్.. మాట తీరేమో మూసీ ప్రవాహం అని హరీష్‌రావు విమర్శలు చేశారు. 'రేవంత్ నోటితో పాటూ ఉత్తమ్ నోరు కూడా ప్రక్షాళన చేయాల్సి ఉంది. జలయజ్ఞంలో ఈపీసీ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టి ఇష్టమున్నట్లు ప్రాజెక్టుల అంచనా విలువలను పెంచేసి, ఏజెన్సీలకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా సర్వే, డిజైన్ అడ్వాన్స్?లను 0.5 శాతం నుంచి 3.5 శాతానికి పెంచి తెలంగాణను డెకాయిట్ చేసింది ఎవరు ? వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నదెవరు ? మీరు కాదా ఉత్తమ్? ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.17 వేల కోట్ల నుంచి తట్ట మట్టి ఎత్తకుండానే రూ.40 వేల కోట్లకు పెంచుకున్న సంగతిని మరచిపోయావా ఉత్తమ్..? ఇగో మీ కాంగ్రెస్ డెకాయి?ట్ గురించి ఇప్పటికే ఎన్నోసారు చెప్పి ఉన్నా. మళ్లీ గుర్తు చేస్తున్నాను' అని హరీష్?రావు తెలిపారు. 'తుమ్మిడిహట్టి బ్యారేజి నిర్మాణానికి మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండానే ప్రాజెక్టు పనులని 7 లింకులు, 28 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు ఖరారు చేసి తలను వదిలేసి తోక దాకా ఏక కాలంలో పనులని ప్రారంభించి అడ్వాన్స్?లు దండుకున్నది మీరు కాదా? 2010లో కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్‌ని రూ.40,300 కోట్లకు సవరించి పంపింది నువ్వు మంత్రిగా ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా' అని హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ పర్యటన

### సాకి చెరువుల అక్రమ కట్టడాల పరిశీలన

### చెరువుల 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు గుర్తింపు

### పలుచోట్ల అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితా సిద్ధం



**హైదరాబాద్, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** నగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పంజా కొనసాగుతోంది. ఇప్పటికే పలు చోట్ల కూల్చివేతలు చేపట్టారు. శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పటాన్‌చెరులో సుడిగాలి పర్యటన చేపట్టారు. స్థానిక సాకి చెరువును పరిశీలించారు. ఇక్కడ కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే చెరువులో 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చెరువు వద్ద తూములు బంద్ చేసి ఇన్‌కోర్ సంస్థ అపార్టుమెంట్ కట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అపార్టుమెంట్‌ను రంగనాథ్ పరిశీలించారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌కు నోటీసుల ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. సోషల్‌మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇదిలావుంటే హైడ్రా బుల్డోజర్ చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారి పైకి మళ్లిన విషయం తెలిసిందే. అసలు చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరనేది ఆరా తీసి మరీ 50 మందికి పైగా అధికారులను జాబితాను తయారు చేయడం జరిగింది. మొత్తానికి అధికారుల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా సైబరాబాద్ ఈవోడబ్ల్యూ వింగ్ అధికారులు ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశారు. వారిలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏకు చెందిన అధికారులు ఉన్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధామ్స్.. బాచుపల్లి ఎంఆర్ఓపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్ పై కేసు నమోదైంది. హైడ్రా సిఫారసుల మేరకు ఆయా అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. హైదరాబాదులో చెరువుల్లో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో కేసులను సీపీ అవినాష్ మహంతి నమోదు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫుల్ పవర్స్‌తో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో 72 బృందాలను ఏర్పాటు అయ్యాయి. అదనపు సిబ్బందితో హైడ్రా మరింత స్టాం÷–రగ్‌గా తయారైంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకూ అన్ని హైడ్రా డైరెక్షన్‌లోనే జరగనున్నాయి. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ సైతం ఏర్పాటు కానుంది. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో నోటీసులు ఇప్పించగా.. ఇకపై హైడ్రా పేరుతోనే నోటీసులు జారీ కానున్నాయి. ముందుగా చెరువుల్లో నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. వారందరినీ హిట్ లిస్ట్‌లో చేర్చి మరీ చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే 50 మంది అధికారుల చిట్టాను సిద్ధం చేసిన హైడ్రా అధికారులు ఇప్పుడు ఆరుగురిపై ఏకంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మరోవైపు మియాపూర్ అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. మియాపూర్ చెరువులో అక్రమ కట్టడాలు చేసిన బిల్డర్‌పై కేసు నమోదు చేశారు. మ్యాప్స్ ఇన్ఫ్రా యజమాని సుధాకర్ రెడ్డి పై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. మ్యాప్స్ కంపెనీ సుధాకర్ రెడ్డితో పాటు పలువురిపై అధికారులు కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫార్సు మేరకు అధికారులు కేసులు నమోదు చేయడం జరిగింది. ఎర్రగుంట చెరువులో ఆక్రమణలు చేసి బహుళ అంతస్థు భవనాలను మ్యాప్స్ నిర్మించింది. ఈర్ల చెరువులో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించిన ముగ్గురు బిల్డర్స్‌పై కేసులు నమోదయ్యాయి. స్వర్ణలత, అక్కిరాజు శ్రీనివాసులుపై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. ఈర్ల చెరువులో అక్రమంగా బహుళ అంతస్తులను ముగ్గురు బిల్డర్స్ నిర్మించారు.

# కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

### మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ కార్పొరేటర్ ఆక్రమణల కూల్చివేత



**హైదరాబాద్, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** నగరవ్యాప్తంగా హైడ్రా అధికారులు ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతున్నారు. అక్రమ నిర్మాణాలు కనపడితే చాలు బుల్డోజర్లతో దూసుకెళు న్నారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందిస్తూ చర్యలు చేపడుతున్నారు. అయితే హైడ్రా విషయంలో తెలంగాణ వ్యాప్తంగా మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది మంచి పని చేస్తున్నారంటూ ప్రశంసిస్తుంటే, మరికొంత మంది పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు సైతం పేదల ఇళ్లు కూల్చవద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. అయినా సొంత పార్టీ నేతలు, ప్రతిపక్ష నేతలు అనే తేడా లేకుండా చెరువుల పరిరక్షణే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు వెళ్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లల్లో ఎక్కడ కట్టడాలు కనిపించినా సరే కూల్చివేతలకు రంగం సిద్ధం చేస్తోంది. తాజాగా మైలార్‌దేవ్‌పల్లి బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అప్ప చెరువు ఎఫ్‌టీఎల్ నిర్మించిన షెడ్లు, ఇండస్ట్రీస్ నేలమట్టం చేశారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు తొలగించారు. అయితే కనీసం నోటీసులు ఇవ్వకుండానే అధికారులు కూల్చివేశారంటూ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందంటూ ఆయన మండిపడ్డారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా ఎలా కూలుస్తారంటూ ఆయన నిరసనకు దిగడంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రోవైపు రంగారెడ్డి జిల్లా గగన్ పహాడ్ అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో ఉద్రిక్తత నెలకొంది. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తుండగా హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆందోళనకు దిగారు. ఏళ్ల తరబడి ఇక్కడే నివసిస్తున్నామని, ఇళ్లను కూల్చేందుకు తాము అంగీకరించమని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పలువురు స్థానికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భారీ బందోబస్తు నడుమ అక్రమ కట్టడాలు కూల్చివేశారు.

# పట్టాలెక్కిన మరో మూడు వందే భారత్ రైళ్లు

### వర్చువల్‌గా పచ్చ జెండా ఊపిన ప్రధాని మోడీ

### సామాన్యులకు రైల్వేలను చేరువ చేస్తున్నామని వెల్లడి



**న్యూఢిల్లీ, ఆగస్ట్31 :** ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్‌నవూ– మేరఠ్, మదురై– బెంగళూరు, చెన్నై– నాగర్‌కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధి చెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపుల వల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్ రైలు వల్ల మేరఠ్– లఖ్‌నవూ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట మేర ఆదా అవుతుందన్నారు. అలాగే, చెన్నై ఎగ్మోర్– నాగర్‌కోయిల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వల్ల రెండు గంటలు, మదురై– బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల గంటన్నర వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని మోదీ చెప్పారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వెంబడి కనెక్టివిటీని మరింత పెంచే మూడు వందే భారత్ రైళ్ల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ప్రారంభించారు. మీరట్ సిటీ–లక్నో, మధురై–బెంగళూరు, చెన్నై ఎగ్మోర్–నాగర్‌కోయిల్ మధ్య ప్రయాణించే ఈ కొత్త రైళ్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రారంభించినట్టు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మ నిర్భర్ భారత్' చర్యల్లో భాగంగా కొత్త రైళ్లతో మరింత వేగం, సౌకర్యవంతమైన ప్రయాణం సాకరమవుతుందని పేర్కొంది.

## రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్

### జెన్‌కో, సింగరేణిల భాగస్వామ్యంలో ఏర్పాటు

### పవర్ ప్లాంట్‌కు సిఎం రేవంత్ కూడా సుముఖం

### రామగుండంలో బి పవర్‌హౌస్‌ను సందర్శించిన భట్టి, మంత్రులు

**పెద్దపల్లి, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలన్న నిర్ణయానికి వచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డితో సైతం చర్చించామన్నారు. రామగుండంలో బి పవర్‌హౌస్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే పవర్ ప్రాజెక్టుపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. సింగరేణి – జెన్‌కో జాయింట్‌గా పవర్ ప్రాజెక్టును ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. అందరి కోరిక మేరకు బి పవర్ హౌస్ పవర్ ప్రాజెక్టును ముందుకుతీసుకెళ్తామని తెలిపారు. 'అతి త్వరలోనే పవర్ ప్రాజెక్టు టెండర్లు పిలుస్తాం. భూ సేకరణపై ప్రతిపాదన త్వరగా పంపించాలని అధికారులను కోరామని వివరించారు. . 50 సంవత్సరాలుగా ఈ ప్రాంతం వెలుగునిచ్చింది. సాగునీటిని కూడా తీసుకువచ్చింది. ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు పవర్ ప్రాజెక్ట్‌ను విస్తరించాలని నా దృష్టికి తీసుకువచ్చారు. రామగుండం సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తున్నారు. ఇక్కడ నెలకొల్పిన జెన్‌కో విద్యుత్ కర్మాగారం జీవితకాలం పూర్తయింది. జెన్‌కో ప్లాంట్‌తో ఇక్కడి ప్రజలకు విడదీయలేని బంధం ఉంది. సింగరేణి కార్మికులకు రూ.కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

## గత మేనిఫెస్టోతో ప్రజల్లోకి రండి

### ఏం చేశారో ప్రజల ముందే తేలుస్తాం

### భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్31(క్విక్ టుడే న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ ప్రజల్లోకి రావడాన్ని ఆహ్వానిస్తున్నానని.. అయితే 2014, 2018 బీఆర్ఎస్ మేనిఫెస్టోను తీసుకుని ఆయన బయటికి రావాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. ఎవరు ఏ పని చేశారు అనేది ప్రజల్లో చర్చ జరగాలన్నారు. గాంధీ భవన్ లో చామల మీడియాతో మాట్లాడుతూ 'కాంగ్రెస్ 2023 మేనిఫెస్టో తీసుకుని మేం బయటికి వస్తం. ఎన్నికల హామీలు అమలుపై యాదగిరిగుట్టలో చర్చ చేద్దాం. లేకపోతే కేసీఆర్ ఫాం హౌస్ దగ్గరకు రండి. విభజన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసే పోరాటంలో అందరూ కలిసి రావాలన్నారు. చెరువుల పూడికతీత కోసం మిషన్ కాకతీయ తీసుకువచ్చారు. ఇప్పుడు చెరువులను కాపాడడం కోసం హైడ్రా తీసుకుని వస్తే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు. సీడీఎఫ్ 10,000 కోట్లకు కమీషన్ తీసుకున్నారు. అందుకే రద్దు చేశాం. కన్స్ట్రక్షన్ లీగల్, ఇల్లీగల్ చూసుకోకుండా ఇల్లు ఎందుకు తీసుకున్నావు కేటీఆర్. అకాడమిక్ ఇయర్ ప్రారంభమైనందున కాలేజీలకు కొంత టైం ఇచ్చాం. హైడ్రాకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సపోర్ట్ చేస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఉద్దేశించి అన్న మాటలు యథాలాపమే. అపోజిషన్ అంటే ట్విట్టర్ వేదికగా పోస్టులు చేయడం అయ్యింది ఇప్పుడు' అంటూ సెటైర్?వేశారు.



# 2న గబ్బర్ సింగ్ రీరిలీజ్

పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన సూపర్‌హిట్ మూవీ 'గబ్బర్ సింగ్' 2012లో విడుదలై పవన్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి కలెక్షన్ల వర్షం కురిపించింది. తాజాగా ఈ చిత్రం మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. పవన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న 'గబ్బర్ సింగ్' రీ–రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు హరీశ్ శంకర్, చిత్ర నిర్మాత బండ్ల గణేశ్ మీడియాతో ముచ్చటించారు. 'సోషల్‌మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందిన ఈరోజుల్లో 'గబ్బర్‌సింగ్' రిలీజ్ అయి ఉంటే ఎంత బాగుండేదో అని నా మనసులో ఎప్పటినుంచో ఒక చిన్న వెలితి ఉండేది. ఆ వెలితి ఇప్పుడు తీరింది. నాకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిన ఈ టీమ్‌కు ధన్యవాదాలు. 'గబ్బర్ సింగ్' అంటేనే ఒక చరిత్ర. అందులో ఎలాంటి సందేహం లేదు. మా జీవితాలను మార్చేసిన చిత్రమిది. ఈ సినిమా మేము ఊహించిన దానికంటే భారీ విజయాన్ని అందుకుంది. ఎక్కడికి వెళ్లినా అభిమానాన్ని చూపించారు. ఈ సక్సెస్ అందరికంటే బలంగా కోరుకున్న వ్యక్తి బండ్ల గణేశ్. ఈ సినిమా సక్సెస్ ఊహించిన తొలి వ్యక్తి పవన్‌కల్యాణ్. డబ్బింగ్ సమయంలోనే ఆయన ఇది పక్కా బ్లాక్‌బస్టర్ అన్నారు. ఇది ఎవర్‌గ్రీన్ మూవీ' అని హరీశ్ శంకర్ తెలిపారు. 'నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే. పవన్‌కల్యాణ్ నాకు బతుకునిచ్చారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. నేను ఆర్థికంగా ఏ స్థాయికి వెళ్లినా పవన్ లేకపోతే ఈ పేరు, క్రేజ్ ఉండేది కాదు. 'చింతకాయల రవి' నుంచి నాకు హరీశ్‌తో సత్సంబంధాలు ఉండేవి. ఒకరోజు పవన్ నన్ను పిలిచి.. 'నేను సినిమా చేస్తా. నువ్వు నిర్మాతగా ఉంటావా అని అడిగారు'. నన్ను నిర్మాతగా చేసిన ఆయనకు పాదాభివందనం. 'గబ్బర్‌సింగ్' ఒక చరిత్ర. పవన్‌కల్యాణ్ అభిమానులకు ఈ సినిమా ఎంతో ప్రత్యేకమైనది. ఆయనతో 'తీన్‌మార్' చేశా. పవన్ గొప్ప మానవత్వం, నిజాయతీ, నిబద్ధత కలిగిన వ్యక్తి. నీతి పరుడు. దేశంలోనే అత్యధిక పారితోషికం అందుకుని, సంతోషంగా జీవితాన్ని కొనసాగించే నటుడు పవన్‌కల్యాణ్. జనం కోసం తన కుటుంబాన్ని వదిలేసి పోరాడుతున్నారు. దాదాపు 10ఏళ్లు ప్రజల కోసం పోరాడి ఈ రోజు ఒక స్థాయికి వచ్చారు. పవన్‌తో గబ్బర్‌సింగ్ చేయడం నా అదృష్టం. రీ రిలీజ్‌కు ఏడాది నుంచే ప్లాన్ చేస్తున్నా. గుజరాత్‌లో షూట్ చేస్తున్నప్పుడు పవన్ గుర్రంపై నుంచి కిందపడ్డారు. ఆరోజు నాకు గుండె ఆగిపోయింది. షూట్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. దర్శకుడు ఏం చెబితే ఆయన చేశారు. రీ రిలీజ్ టికెట్లు కోసం చాలామంది ఫోన్లు చేస్తున్నారు. తెలుగు సినీ రంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తున్న రోజులివి. దాదాపు ఏడేళ్ల నుంచి సినిమాలు నిర్మించకుండా ఉన్నందుకు బాధపడుతున్నా. ఇకపై బ్లాక్‌బస్టర్ సినిమాలు చేస్తా. సినిమాల్లో పుట్టా. సినిమాల్లోనే ఉంటా. సినిమానే నా వ్యాపకం, ఆశ, జీవితం. పరమేశ్వర ఆర్ట్స్ బండ్లగణేశ్ అంటే ఏంటో చూపించేందుకు బ్లాక్‌బస్టర్ చిత్రాలు నిర్మిస్తా. అదే సంకల్పంగా ముందుకు సాగుతా' అని బండ్ల గణేశ్ అన్నారు. సినిమా సక్సెస్‌ను ఊహించిన వ్యక్తి పవన్‌కల్యాన్‌గారు. మరో పుష్కర కాలం తర్వాత వచ్చినా ఈ సినిమా ట్రెండ్ ఇలాగే ఉంటుంది' అని అన్నారు.



## 35 చిన్న కథ కాదు

నివేదా థామస్, విశ్వదేవ్ ఆర్, ప్రియదర్శి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం '35 చిన్న కథ కాదు నందకిశోర్ ఇమాని దర్శకత్వం వహించారు. రానా నిర్మాత. తెలుగు, తమిళ్, మలయాళంలో సెప్టెంబర్ 6న విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా నివేదా మీడియాతో ముచ్చటించారు. '35 చిన్న కథ కాదు' చాలా సింపుల్ స్టోరీ. సరస్వతి పాత్రను పోషించాను. ఇలాంటి పాత్రలు చేయాలని నాకు మొదటి నుంచి ఆసక్తి. తెరపై మీరు నివేదాను చూడరు.. సరస్వతినే చూస్తారని నివేదా అన్నారు. ఇందులో విద్యావ్యవస్థ గురించి గొప్పగా చూపించారు. అలాగే చిన్నచిన్న ఆనందాలను చూపించారు. కరెంట్ పోయినప్పుడు క్యాండిల్ పెట్టుకొని అన్నం తినడం.. ఇలాంటి సన్నివేశాలు ఉన్నాయి. సాధారణంగా ఇలాంటి సీన్స్ మలయాళం చిత్రాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే మలయాళం సినిమాలు వేరే భాషలో డబ్బింగ్ చేయడం కొంచెం కష్టం. ఈ సినిమా తిరుపతి నేపథ్యంలో సాగుతుంది. వెంకటేశ్వరస్వామి కూడా ఓ పాత్రలా చూపించాం. ఒక కుటుంబంలో ఉండే చిన్నచిన్న అపార్థాలు ఎక్కడికి దారితీశాయి అనేది కథ. అమ్మ తన ప్రేమతో ఆ కుటుంబాన్ని ఎలా తీర్చిదిద్దుకుంది అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. కె.విశ్వనాథ్ చిత్రం చూసినట్లు ఉంటుంది.



## టీవీ రంగంలోనూ లైంగిక వేధింపులు

తమిళ చిత్రసీమతోపాటు టీవీ రంగంలోనూ మహిళలపై లైంగిక వేధింపులకు కొదువలేదని సీనియర్ నటి కుట్టిపద్మిని ఆరోపించారు. ఓ తమిళ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. సినిమాల్లోనే కాదు టీవీ సీరియల్స్‌లో నటించే యువతులు కూడా లైంగిక వేధింపులకు గురవడం సహజంగా మారిపోయింది. అలా వేధింపులకు గురయ్యేవారు సమాజానికి భయపడి ఎవరికీ ఫిర్యాదు చేయడం లేదు. పారితోషికాలు పెద్ద మొత్తంలో లభిస్తుండటంతో కొంతమంది ఈ లైంగిక వేధింపులను భరిస్తున్నారు. ఫిర్యాదు చేసేవారికి మళ్లీ సినిమాల్లో నటించే అవకాశాలు లభించడం లేదు. నటుడు సురేశ్ గోపీపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఎక్కడున్నాయంటూ కొంతమంది అడుగుతున్నారు, ఆధారాలు ఎవరిస్తారు?' అని ఆమె ప్రశ్నించారు. దీనికి సీబీఐ విచారణ లాగా లై డిటెక్టర్లతో పరీక్షల చేయడం మినహా మరో మార్గం లేదన్నారు. దర్శకులు, సాంకేతిక నిపుణుల నుండి మహిళలు లైంగిక వేధింపులకు గురవుతూనే ఉన్నారని, అవి భరించలేక ఎంతోమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని కుట్టి పద్మిని పేర్కొన్నారు.



## హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నా : మోహన్ లాల్

జస్టిస్ హేమ కమిటీ నివేదిక మలయాళ చిత్రపరిశ్రమను కుదిపేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కేవలం 'అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్' ను లక్ష్యంగా చేసుకోవద్దని 'అమ్మ' మాజీ అధ్యక్షుడు మోహన్ లాల్ విజ్ఞప్తి చేశారు. హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నామని. ఆ నివేదికను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైనదేనన్నారు. అన్ని ప్రశ్నలకు 'అమ్మ' సమాధానం ఇవ్వడం సాధ్యం కాదన్నారు. మలయాళ చిత్రపరిశ్రమ.. చాలా కష్టపడి పనిచేసే పరిశ్రమ అని, ఇందులో చాలామంది ఉన్నారని, అందరినీ నిందించలేమని తెలిపారు. ఈ వ్యవహారంలో దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో దయచేసి పరిశ్రమను నాశనం చేయకండని విజ్ఞప్తి చేశారు. దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఇటీవలే 'అమ్మ' అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## అశ్వత్థామ పాత్రలో అమితాబ్

'కల్కి 2898 ఎడి' చిత్రంలో ఏడడుగుల అశ్వత్థామపాత్ర ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పించింది. అమితాబ్ బచ్చన్ ఆ పాత్రలో ఎంతగా ఒదిగిపోయారు. ద్వాపర యుగం నాటి పాత్ర కాబట్టి సినిమాలో మిగిలిన అన్ని పాత్రలు ఇప్పటి ఎత్తులో ఉన్నా అమితాబ్ 7 అడుగుల ఎత్తులో కనిపిస్తారు.ఆ పాత్ర ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకర్షించింది. ఇదంతా గ్రాఫిక్ మాయాజాలం అనుకున్నారంతా. కానీ నిజంగానే అంత ఎత్తున్న ఆర్టిస్ట్ ఆ పాత్రను పోషించారు. అంటే అమితాబ్ బచ్చన్‌కు డూప్‌గా చేశారు. ఇందులో అమితాబచ్చన్‌కి డూప్‌గా జమ్మూ కశ్మీర్‌కు చెందిన సునీల్ కుమారం ఎత్తు ఏడు అడుగులు ఏడు అంగుళాలు. జమ్మూలోని పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తున్నాడు. సినిమాలపై ఉన్న ఆసక్తితో ప్రయత్నాలు చేశారు. కల్కి సినిమాతోపాటు పలు హిందీ సినిమాల్లో అవకాశం అందుకున్నారు. ప్రస్తుతం వరుసగా చిత్రాల్లో నటిస్తున్న సునీల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'కల్కి' చిత్రీకరణ అనుభవాలను పంచుకున్నాడు. 'చిన్నప్పటి నుంచి నేను అమితాబ్ సర్ ఫ్యాన్. నేను మాత్రమే కాకుండా నా కుటుంబ సభ్యులు మొత్తం అమితాబ్ జీ ఫాన్సే. అలాంటి అమిత్ జీ కి డూప్‌గా నటించాలి అన్నప్పుడు సర్‌ప్రైజ్ అయ్యాను. కల్కి సినిమా సెట్స్‌లో మొదటి రోజు అడుగు పెట్టిన విషయం ఎప్పటికి మరచి పోలేను. ప్రభాస్, అమితాబ్ గారు కలిసి కూర్చుని ఉన్నారు. నన్ను చూడగానే నా వద్దకు వచ్చి మాట్లాడారు. ఆ రోజును నేను ఎప్పటికీ మరచిపోలేను. కల్కి సినిమా కోసం పలు యాక్షన్ సన్నివేశాల్లో నేను నటించాను. చాలా రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కిందని చెప్పారు. షూటింగ్ కోసం సెలవు పెట్టి ముంబై, హైదరాబాద్ తిరగాలంటే సెలవులు కొంచెం కష్టమైనా సినిమాల్లో నటించడం బాగానే ఉంది అని సంతోషపడుతున్నారు సునీల్‌కుమార్.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com